# ప్రథమాశ్వాసము

## శ్రీ వీరప్పయ్యగారు అన్నాజయ్యతో భూతభవిష్యద్వర్తమానములు చెప్పినక్రమము

ముందు తాను బ్రహ్మ లోకమునందు 72 బ్రహ్మకల్పములు రాజ్య పరిపాలనము చేసితి ననిచెప్పెను. అందుండి రజతాద్రికి బోయి 53 బ్రహ్మకల్పము లుంటిమి. పిదప వైకుంఠమునకు చని 3000 యోజనముల పొడవున కూర్మసింహాసనము నిర్మించి అచ్చట 33 బ్రహ్మ కల్పములు రాజ్యపరిపాలనముచేసి, వైకుంఠమున మరల మాధవానంతస్వామిసేవ 297 బ్రహ్మకల్పంబులు సేయ, నా స్వామి చతుర్విధ ముక్తి ఇచ్చెను. తర్వాత స్వామి వైకుంఠమున 10 దివ్యవర్షము లుండి బనగానిపల్లెచేరి, ఆదికాలమందు భూప్రదక్షిణము 150 మార్లుచేసి, సిద్ధాంతశిరోమణియగు ఆనందాశ్రమముల వద్ద సకలవిద్యలు అభ్యసించి, కాలమృత్యువు కడజేసి, ఆయోగముచే దివ్య శరీరినై 3,333 బ్రహ్మకల్పము లుంటిమి. అది మొదలవతారమూర్తినై -

ప్రథమావతారమున ఆనందాశ్రమమునకు శిష్యుండనై 999 కోట్లు 7665 బ్రహ్మకల్పము లుంటిమి. 2వ అవతారమున ఆనందాశ్రమములకు శిష్యుండనై 765 బ్రహ్మకల్పము లుంటిమి. 3వ అవతార మెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై 18వేల యేండ్లుంటిమి. 4వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై 1170 బ్రహ్మకల్పము లుంటిమి. 5వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై 4 ఖర్వాలు 350 బ్రహ్మకల్పము లుంటిమి. 6వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై 77 కోట్లు 237 బ్రహ్మకల్పము లుంటిమి. అటుతర్వాత 7వ అవతారమెత్తి ఆనందాశ్రమమునకు శిష్యుండనై 735 బ్రహ్మకల్పము లుంటిమి. పునః 8వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై 2 లక్షలు, 260 బ్రహ్మకల్పము లుంటిమి. 9వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై యజ్ఞేంద్రునకు కుమారుడనై 73 కోట్ల 360 లక్షల 3360 బ్రహ్మకల్పము లుంటిమి. 10వ అవతారమెత్తి ఆనందాశ్రమములకు శిష్యుండనై 73 కోట్ల 36 లక్షల కనకగిరి నివాసుండనై 70,665 ఏండ్లుంటిమి. 11వ అవతారం మనుష్యావతారమెత్తి